అవిశ్వాసంపై ఉత్కంఠ

- 29న బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం
- బీఆర్ఎస్ కార్పొరేటర్లకు ఎమ్మెల్యే మల్లారెడ్డి విప్ జారీ
- వీగిపోనున్నట్లు సంకేతాలు

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

బోడుప్పల్, జూన్26: ఈనెల 29న బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్‌పై పెట్టనున్న అవిశ్వాసం వీగిపోనున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలిముఖ్యమంత్రి విప్ బాధ్యతలు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి అప్పగించడంతో బుధవారం పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లకు ఎమ్మెల్యే మల్లారెడ్డి విప్ జారీ చేశారు.

పార్టీ ఫిరాయింపు నేతలకు విప్ జారీతో చెక్..!

బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్న 9 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లకు పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి బుధవారం విప్ జారీచేశారు. ఈనెల 29న మేయర్ బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్‌పై ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానంపై చర్చించే సమావేశానికి హాజరుకావాలని బుధవారం బీఆర్ఎస్ కార్పొరేటర్లకు నోటీసులు సైతం జారీ చేశారు. దీంతో సమావేశానికి హాజరుకాని కార్పొరేటర్లపై అనర్హత వేటు పడనున్నట్లు సమాచారం.

మేయర్ పీఠం కైవసానికి పావులు కదుపుతున్న కాంగ్రెస్

గత మున్సిపల్ ఎన్నికల్లో బోడుప్పల్ కార్పొరేషన్ 28డివిజన్లలో 14బీఆర్ఎస్,7కాంగ్రెస్, 5ఇండిపెండెట్లు, 2బీజేపీ కార్పొరేటర్లు విజయం సాధించారు. కాగా 14బీఆర్ఎస్ కార్పొరేటర్లకు మద్దతుగా 5ఇండిపెండెట్లు మద్దతు ప్రకటించడంతో 19మంది సంఖ్యతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. కాగా ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన 9మంది కార్పొరేటర్ల మద్దతు, ఇండిపెండెంట్లతో కలిసి 22మంది కార్పొరేటర్ల మద్దతును కూడగట్టిన కాంగ్రెస్ జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసతీర్మానం ఇచ్చారు. ఈ మేరకు ఈనెల 6న అవిశ్వాస తీర్మానంపై సమావేశం జరుపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అవిశ్వాసానికి మద్దతు తెలుపుతున్న కార్పొరేటర్ల సంతకాలపై విచారణ జరపాలని, అప్పటివరకు అవిశ్వాసంపై స్టే ఇవ్వాలని మేయర్, డిప్యూటీ మేయర్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇరువాదనలు విన్న న్యాయస్థానం అవిశ్వాసంపై స్టే ఇచ్చింది. తిరిగి ఇటీవల ఇచ్చిన స్టే ఎత్తివేయండంతో ఈనెల29న జరగాల్సిన బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్లపై పెట్టిన అవిశ్వాసంపై ఉత్కంఠ పీడుతుందా...మరోసారి వాయిదా పడుతుందా వేచిచూడాల్సిందే..!


ANNEXURE - III
PARTY WHIP

I, Chamakura Malla Reddy appointed as Whip of Bharat Rashtra Samithi Party for No confidence Motion on Mayor of Boduppal Municipal Council of Medchal (Malkajgiri) District, hereby direct that the elected Members of the Municipal Council belonging to Bharat Rashtra Samithi party shall be present in the Special Meeting to be held on 29.06.2024 by the time specified to oppose the motion of No Confidence and vote in favour of Sri. Samala Buchi Reddy, the present Mayor of Boduppal Municipal Corporation.

Seal of the Party
Date : 05.2024
Place: Boduppal
Signature & Name of Authorised Party Whip
CH. MALLA REDDY

Copy to the Person authorised by the District Collector Medchal Malkajgiri District, Special Meeting.

Note:
1. Person appointed as Whip by a Recognized Political Party has to furnish a copy of the contents of the Whip issued by him in Annexure II to the person authorised by the District Collector at least one hour before the commencement of Special Meeting to be convened for conduct of election to the office of Mayor of Boduppal Municipal Corporation.
2. The person appointed as Whip by a Recognized Political Party shall also furnish a copy of the acknowledgement obtained from the Members belonging to the party on the service of the whip to them to the Person authorised by the District Collector to conduct No Confidence Motion on Mayor of Boduppal Municipal Corporation before the commencement of the Special Meeting to be convened for conduct of election to office of Mayor of Boduppal Municipal Corporation.

బోడుపల్ కార్పొరేటర్లకు ఎమ్మెల్యే మల్లారెడ్డి విప్ జారీ చేస్తూ ఇచ్చిన నోటీసు

ఆర్కేపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి వెడల్పునకు కృషి: ఎమ్మెల్యే

ఆర్కేపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, జూన్ 26: నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ప్రతి రోజు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం రైల్వే అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ బ్రిడ్జిపై మరమ్మతులు, ఫ్లైఓవరు ఆనుకొని సమాంతరంగా మరో బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి మరో బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆర్కేపురం చెరువును పరిశీలించారు. దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి ఏడీఈఎన్ సుధాకర్, జీహెచ్ఎంసీ ఈఈ రాజు, డీఈ రేణుక, కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అంజయ్య, వెంకన్న, రాముయాదవ్, జీకే హన్మంతరావు, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శోభారాణి, రమాదేవి, శ్యామ్, శంకర్‌రావు పాల్గొన్నారు.

రైతుబీమాతో రైతు కుటుంబాలకు భరోసా

కీసర, జూన్ 26: రైతుబీమా పథకం రైతుల జీవితాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. భోగారం గ్రామానికి చెందిన మామిడి మధుసుదన్‌రెడ్డి ఇటీవల మృతిచెందాడు. బుధవారం రైతుబీమా కింద మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ, నర్సింహరెడ్డి, బాల్‌నర్సింహ, సింగల్ విండో డైరెక్టర్ మల్లేశ్, పాల్గొన్నారు.


రైతు కుటుంబానికి బీమా చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సర్టిఫికెట్, కుట్టుమిషన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట,జూన్ 26 : మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని లాల్‌గడీమలక్‌పేట గ్రామంలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు బుధవారం కుట్టు మిషన్‌లతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక సాధికారిత సాధించాలన్నారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు,పాలక ప్రభుత్వాలు అందజేసే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. అభయ ఫౌండేషన్ గ్రామంలో 70 మందికి కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు మిషన్‌లను అందజేయడం అభినందనీయమన్నారు. ఆ సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు. కుట్టు శిక్షణ ద్వారా ఆర్థికంగా ఎదిగి, కుటుంబ భారాన్ని తగ్గించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనితాలాలయ్య, ఎంపీపీ ఎల్లుబాయిబాబు, ఎంపీడీవో మమతాబాయి, ఎంపీటీసీఇందిరారాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, కుమార్ యాదవ్, మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు జహీరొద్దీన్, మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ఈఈనాగేందర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్,జూన్ 26 : రామంతాపూర్ డివిజన్‌లో ఎన్నికల ముందు మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ బుధవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ఉప్పల్ ఈఈ నాగేందరను బుధవారం కలిసి వినతపత్రం సమర్పించారు. పనలు ప్రారంభించడానికి చర్యలు చేపడుతామని ఈఈ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ నాగమణి ఏఈ శ్వేత పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ఘట్‌కేసర్,జూన్26: పోచారంలోని ప్రభుత్వ పాఠశాలలోని దాదాపు 125 మంది విద్యార్థులకు బుధవారం ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ సామల యాదగిరి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి నోటుపుస్తకాలు,పెన్సిళ్ళు అందజేశారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రానికి టీవిని బహూకరించారు.కార్యక్రమంలోరైతుసేవా సహకార సంఘం ఉపాధ్యక్షుడు అనంత రెడ్డి,ఫౌండేషన్ సభ్యుడు,నాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ దగ్ధం

ఘట్‌కేసర్,జూన్26: లారీటైర్‌పేలి బోల్తాపడి లారీ దగ్ధమైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్టేషన్‌లో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..ఇసుక లోడ్ లారీ ఏటూరునాగారం నుంచి హైదరాబాద్‌కు వస్తుంది.ఏదులాబాద్ రోడ్డులోని అండర్‌పాస్ వంతెన వద్దకు రాగానే లారీ ముందు టైర్‌పేలి బోల్తా పడింది. లారీ డ్రైవర్ వెంకట్‌రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో లారీ ముందుఉన్న క్యాబిన్,టైర్లు కాలిపోయాయి.ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి మరమ్మతులు

కీసర, జూన్ 26: నందినీనగర్ కాలనీలో మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త తన సొంత డబ్బులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి మరమ్మతులు చేయించారు. ఈ మేరకు ఆ కాలనీవాసులు రమేశ్‌గుప్తకు కృతజ్ఞతలు తెలిపారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

బోడుప్పల్, జూన్26: అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని అఖితభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, మేడిపల్లి మండల సీపీఐ కార్యదర్శి రచ్చ కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మేడిపల్లి మండల సమావేశంలో పాల్గొన్న ధర్మేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై గళమెత్తారు. అనంతరం మేడిపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మనిదీప్, ఉపాధ్యక్షులుగా దినేశ్, ఇషాక్, కార్యదర్శిగా నాగరాజు, సహాయ కార్యదర్శులుగా కౌశిక్, ఏడుకొండలు, కోశాధికారిగా ఖాదర్‌ను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో రమేశ్, నాగరాజు, మునిదీప్, సాత్విక్, కార్తిన్, సంజయ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నేరేడ్‌మెట్, జూన్ 26: అమ్ముగూడకు చెందిన ధనుష్ కొంతకాలంగా లంగ్స్ సమస్యతో బాధపడుతున్నాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం వారివద్ద డబ్బులు లేవు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్ ప్రతినిధి శ్రవణ్ (లల్లు) ఆర్థిక సాయం చేసేందుకు తన మిత్రులతో కలిసి ముందుకొచ్చాడు. స్థానిక శ్రీనివాస దవాఖానలో చికిత్స పొందుతున్న ధనుష్‌ను పరామర్శించి రూ.1లక్ష నగదును అందజేశారు.

బస్తీ దవాఖానలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించం

మల్కాజిగిరి, జూన్ 26: బస్తీ దవాఖానలో పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించమని ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం బీజేఆర్ నగర్‌లోని బస్తీ దవాఖానను కార్పొరేటర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ బస్తీ దవాఖానలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌లో డాక్టర్ జూన్ 3వరకు, స్టాఫ్ నర్స్ జూన్ 4 వరకు సంతకాలు చేశారని, ఇప్పటి వరకు విధులకు రాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇదే విషయాన్ని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ కపూర్‌కు ఫిర్యాదుచేస్తే ఆగమేగాలపై ఇక్కడికి వచ్చారని అన్నారు. వైద్య సిబ్బంది గురించి అడిగితే సమాధానం దాటవేసి రేపటి నుంచి డాక్టర్, స్టాఫ్ నర్స్ వచ్చేందుకు ఏర్పాటు చేశామని సమాధానం చెబుతున్నారని అన్నారు. బస్తీ దవాఖాన ద్వారా వైద్య సేవలను పునరుద్ధరించకుంటే కలెక్టర్, డీఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ కపూర్, ప్రకాష్, బాబు, సత్యనారాయణ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేఆర్‌నగర్‌లోని బస్తీ దవాఖానలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కపూర్

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన


యాద్గార్‌పల్లిలో రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కీసర, జూన్ 26: ప్రతి రైతు తమ పొలాల్లోని మట్టితో భూసార పరీక్ష చేయించుకోవాలని మేడ్చల్ వ్యవసాయాధికారి ఆసియాభేగం, మండల వ్యవసాయాధికారి మాధవిలత సూచించారు. యాద్గార్‌పల్లి రైతు వేదిక వద్ద యాద్గార్‌పల్లి గ్రామంలోని రైతులకు భూసార పరీక్షలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎచ్‌సీ, ఆర్‌కేవీవై పథకం కింద జిల్లాలోని కీసర మండలాన్ని ఎంపికచేశారని తెలిపారు. ఇక్కడి నుంచి సుమారు 2736 శాంపిల్స్‌ను ఎంపిక చేసి వీటిలో 25శాతం కింద సుమారు 684 నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన నమూనాలను మేడ్చల్ ల్యాబ్‌కు పంపిస్తామన్నారు. ఈ మట్టి పరీక్షలను నిర్వహించి రైతులకు పంపిస్తామన్నారు.

మాదకద్రవ్యాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలి

మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి, హాజరైన విద్యార్థులు

సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు

ఉప్పల్, జూన్ 26 : మాదకద్రవ్యాల వాడకం పలు అనర్థాలకు దారితీస్తుందని ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా, రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఉప్పల్ రింగ్‌రోడ్డులో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి హాజరైనారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణాపై ప్రత్యేక దృష్టిసారించామని, డ్రగ్స్ రవాణాపై ఆటో, ట్రాలీల నిర్వాహకులు, డ్రైవర్లు ప్రత్యేక దృష్టిసారించి, పోలీసులకు సమాచారం అందించాలన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సై చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

- **జవహర్‌నగర్:** డ్రగ్స్‌కు దూరంగా ఉందాం... భవిష్యత్తును కాపాడుకుందామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్ అభ్యూస్ అంశంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, డీపీఈవోలు నవీన్‌కుమార్, ఫయాజ్‌ఉద్దీన్, సీడబ్ల్యూసీ మెంబర్ రామ్మోహన్, ఎంఈవో శశిధర్, సీడీపీవో స్వాతి, జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో నాగరాజు, ఎస్సై అనిల్‌కుమార్‌యాదవ్, ప్రధానోపాధ్యాయుడు అజమోహినుద్దీన్, జిల్లా, మండలస్థాయి అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.
- **నేరేడ్‌మెట్:** నేరేడ్‌మెట్‌లోని హెల్లన్ కెల్లర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సుమారు 150మంది విద్యార్థులతో మాదకద్రవ్యాలను అరికట్టడంపై ఎస్సైలు సైదులు, రమేష్, శ్రీనివాస్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెల్లన్ కెల్లర్ విద్యాసంస్థల చైర్మన్ పఠాన్ ఉమ్మర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
- **పీర్జాదిగూడ:** మేడిపల్లిలో సీఐ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్‌తో కలిగే దుష్పలితాలను వివరిస్తూ పోలీస్ స్టేషన్ నుంచి ఉప్పల్ డిపో వరకు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం యువతీ యువకులతో కలిసి మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దని ప్రతిజ్ఞ చేయించారు.

అధిక ఫీజుల వసూలుకు నిరసనగా పాఠశాలల బంద్

రామంతాపూర్,జూన్ 26: కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల వసూలును నిరసిస్తూ రామంతాపూర్ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలను బంద్ నిర్వహించారు. ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల పేద విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం తేవాలన్నారు. ప్రభుత పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు.కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులునగర కార్యదర్శి లోకేశ్,నవీన్,సంతోష్, జశ్వంత్,నిఖిల్,శివసాయి వేణు పాల్గొన్నారు.

భోగారంలో మహిళా శక్తి గ్రామసభ

కీసర, జూన్ 26: మండల పరిధిలోని భోగారం గ్రామంలో మహిళా శక్తి గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వతహాగా అభివృద్ధి చెందాలని, డ్వాక్రా సంఘాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలను అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో వారణాసి కోటి లింగాలు తయారీ

మేడ్చల్, జూన్ 27 : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో ఈ ఏడాది నవంబర్ 4 నుంచి 13వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే కోటి పార్థివ శివలింగాల పూజ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి పుట్టమట్టితో తయారు చేసిన లింగాలను కాశీకి పంపించనున్నారు. మేడ్చల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మే 30వ తేదీ నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సుమారు 40 వేల శివ లింగాలను తయారు చేశారు. బుధవారం శివ లింగాల తయారీ ముగింపు సందర్భంగా.. తయారు చేసిన శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. శివలింగాల తయారీలో పాలుపంచుకున్న వైశ్య కుల స్తులు మాట్లాడుతూ.. కోటి శివలింగాల తయారీలో తాము భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. 27 రోజుల పాటు నిష్టగా శివలింగాలు తయారు చేశామన్నారు.

శివ లింగాలను తయారీలో పాలుపంచుకున్న మహిళలు

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్యను తీర్చాలి

వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడుతున్న మందమూల పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్,జూన్ 26: రామంతాపూర్ డివిజన్‌లోని సత్యనగర్,కేసీఆర్‌నగర్,చిలుకానగర్ డివిజన్, ఉప్పల్ డివిజన్‌లోని సూర్యానగర్ తదితర కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,తాగునీటిసమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ మందమూల పరమేశ్వర్‌రెడ్డి వాటర్ వర్క్స్‌అధికారులను స్థానికుల తో కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగాసమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌కుమార్,డీజీఎం రజనీకాంత్‌రెడ్డి,మేనేజర్ సత్యనారాయణ, తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగన్నాథ్‌గౌడ్,గిరిబాబు,బాల్‌రాజు,అరుణ్,ఆగంరెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,నర్సింహరెడ్డి,నవీన్ గౌడ్,రాంరెడ్డి,కృష్ణ,రవితదితరులు పాల్గొన్నారు.

సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తాం

చర్లపల్లి, జూన్ 26 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంతో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌లను కాలనీ కమిటీ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు పెంటేశ్, ప్రభుగౌడ్, శంకర్‌గౌడ్, యాదగిరి, సతీష్‌గౌడ్, మహేందర్, రిషీ, వెంకటేశ్, హరి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ మేయర్ రామ్మోహన్‌ను సన్మానిస్తున్న అయ్యప్ప కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

లైంగికదాడి కేసులో.. నిందితుల కోసం గాలింపు

నేరేడ్‌మెట్, జూన్ 26: బాలికపై లైంగికదాడి కేసును కాచిగూడ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి మంగళవారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌కు కేసును బదిలీ చేసిన సంగతి విధితమే. నేరేడ్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. అందులో భాగంగా మల్కాజిగిరి డీసీపీ పద్మజారెడ్డి, కుషాయిగూడ ఏసీపీ మహేష్ ఆదేశాలమేరకు నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడి విజయ్‌కుమార్‌గా గుర్తించి మరో ముగ్గురు నిందితులను బాలు, కృష్ణ, అజయ్‌లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరొక నిందితుడి కిరణ్ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మరికొంతమంది నిందితుల కోసం లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సందీప్‌కుమార్ చెప్పారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మేడ్చల్, జూన్ 26: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మండల పరిధిలోని రాజబొల్లారం పంచాయతీ ఘనపూర్ గ్రామానికి చెందిన శివశంకర్(39)కు సింగాయిపల్లికి చెందిన బస్వాపూర్ శంకరయ్య కూతురు లతతో 10 ఏండ్ల కిందట వివాహం జరిగింది. పెళ్లి జరిగిన నాటి నుంచి ఇద్దరి మధ్య వివాదాలు జరుగుతూ ఉండేవి. నాలుగేండ్ల క్రితం లత ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. శివశంకర